www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450




# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక :86 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 18 గురువారం, జూన్ 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 86 | Rangareddy | Editor : Yela.Purushotham | 18 Thursday , JUNE 2026 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad



# ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీయడమే లక్ష్యం

- కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా టీపీఎస్ స్కూల్
- తెలంగాణ విద్యకు రోల్ మోడల్ గా ఆరుట్ల పబ్లిక్ స్కూల్
- విద్యతోనే సమాజంలో విప్లవాత్మకమైన మార్పులు
- విద్యపై ప్రతి ఏటా రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులు అపోహలు వీడాలి
- విధ్వంసమైన విద్యావ్యవస్థను వికాసం వైపు నడిపించడమే ప్రభుత్వ ధ్యేయం
- కడుపులో కుళ్ళు పెట్టుకొని రాజకీయం చేసేవాల్లకి భవిష్యత్ ఉండదు
- ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు కార్పొరేట్ స్థాయిలో సకల వసతులు
- ఆరుట్ల టీపీఎస్ ప్రారంభోత్సవంలో సీఎం ఏనుమల రేవంత్ రెడ్డి
- ఆరుట్లలో అల్పాహారం పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, ఎమ్మెల్యేలు, ఎంపీలు





ఇబ్రహీంపట్నం, జూన్ 17 ( నగరనిజం ) : ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులు అపోహలు వీడాలన్నారు. ప్రతి సంవత్సరం విద్యపై రూ.27 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నామన్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న దాదాపు 27 లక్షల మంది విద్యార్థి యువతకు ఈ ప్రారంభోత్సవ శుభ సందర్భాన్ని అంకితం చేశారు. తెలంగాణలో మొట్టమొదటి ఈ ఆదర్శ పాఠశాలను ప్రారంభించిన తర్వాత ఆవరణం తిరిగి పరిశీలించారు. ఇదే సందర్భంగా పాఠశాలల్లో ఉదయం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఆ తర్వాత అత్యాధునిక వసతులతో నిర్మించిన పాఠశాల తరగతి గదులు, లైబ్రరీ, ఫిజిక్స్, బాటనీ, కెమిస్ట్రీ ల్యాబరేటరీల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సైన్స్ ల్యాబరేటరీలో వివిధ పరికరాలను చూశారు. విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యాల కోసం ఏర్పాటు చేసిన బస్సులను పరిశీలించారు. నృత్యం, సంగీతం బోధించే తరగతి గదులు, డిజిటల్ క్లాసులను సందర్శించారు. వంట గదిని పరిశీలించారు. వంటవారితో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పూరీ తయారీలో సహకరించారు. ఆవరణలో విద్యార్థులతో ముచ్చటించారు. అధ్యాపకుల కార్యాలయం సందర్శించారు. పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులతో మాట్లాడి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో అత్యున్నత వసతులతో తీర్చిదిద్దిన వాలీబాల్, క్రికెట్, ఫుట్‌బాల్, కబడ్డీ వంటి క్రీడాస్థలాలు, టెన్నిస్, క్యారమ్స్ హాళ్లను, ఆవరణలోని పార్కులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కొద్దిసేపు సరదాగా ఫుట్‌బాల్ ఆడారు. అత్యంత అహ్లాదకరమైన వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ముఖ్యమంత్రి గారికి ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. చాలా మంది విద్యార్థులతో కరచాలనం చేస్తూ ముఖ్యమంత్రి వారిని ఆశీర్వదించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు... విద్యారంగంలో సంస్కరణలు చేపట్టి, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను సరికొత్త దిశను నడిపించడానికి ప్రజాప్రభుత్వం తొలి అడుగుగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు నాంది పలికిందన్నారు. రాష్ట్రంలోనే కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వం విద్యను అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో దేశంలో ఎక్కడాలేని విధంగా విద్యా కమిషన్ ను ఏర్పాటు చేసి విద్యారంగ బలోపేతానికి కృషి చేస్తున్నమన్నారు. నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాసానికి సమానమైన ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. తెలంగాణ భవిష్యత్తు అద్దాల మేడలు, రంగులు, గోడలలో లేదని తరగతి గదుల్లోనే ఉందని సంపూర్ణంగా విశ్వసించారు. విద్యా కమీషన్ నివేదిక ప్రకారం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామన్నారు. ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్లో ఇప్పటికే 1814 విద్యార్థులు చేరడం అభినందనీయం అన్నారు. ప్రభుత్వ పాఠశాలకు నో అడ్మిషన్ బోర్డు పెట్టే పరిస్థితిని చూస్తున్నామన్నారు. అందుకు ఉపాధ్యాయులను ఎంతో అభినందిస్తున్నానన్నారు. తెలంగాణలో ప్రతి శాసనసభ నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ఏర్పాటు చేసుకోవాలనే ఆలోచన చేస్తున్నామన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు ప్రభుత్వ పాఠశాలను పునరుద్ధరిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారే ఎందరో గొప్ప నాయకులుగా, అధికారులుగా ఎదుగారన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడని గుర్తు చేశారు. తాము కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నావాడినేనని అన్నారు. తల్లిదండ్రులు ఆత్మగౌవరంతో బ్రతికేలా విద్యార్థులు విద్యలో రాణించాలన్నారు. విధ్యార్థులు చక్కగా చదువుకోని ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లగా ఎదగలన్నారు. విధ్వంసమైన విద్యావ్యవస్థను వికాసం వైపు నడిపించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆరుట్ల గ్రామం తెలంగాణకు ఆదర్శంగా ఉండాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంతో పాటు కిట్స్ ను అందించే ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెషిడేనిషియల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్నారు. డిసెంబర్ 9న యంగ్ ఇండియా యూనివర్సిటీ భవనాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. ఫుట్ బాల్ దిగ్గజం మెస్సీతో విద్యార్థులను ఫుట్ బాల్ ఆడించామన్నారు. క్రీడలను ప్రోత్సహించాలని మెస్సీని తీసుకొస్తే రాజకీయ విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. కడుపులో కుళ్ళు పెట్టుకొని రాజకీయం చేయాలనుకుంటున్న వాళ్ళకు భవిష్యత్తులో ప్రతిపక్ష హోదా కూడా మిగలదన్నారు. తెలంగాణను దేశానికే ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు వేం.నరేందర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎంఎల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఉన్నతాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# ఏండ్ల తర్వాత సీఎం రేవంత్ రెడ్డి పాలనలో వికాసం

- ఆరుట్ల స్కూల్ గదుల నుంచే తెలంగాణ పునఃనిర్మాణం
- సీఎం రేవంత్ నేతృత్వంలో పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు
- ఆరుట్ల స్కూల్ ప్రారంభోత్సవ సభలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

బీఆర్ఎస్ హయాంలో జరిగిన దోపిడి పాలన, చేసిన విధ్వంసాన్ని ప్రజలు ఏనాటికి మర్చిపోలేరని, ఎన్ని ఏడ్పులు ఏడ్చినా ఆ పార్టీకి భవిష్యత్తులేదని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరుట్లలో నిర్మించిన




తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా చేసుకోవడం హర్షణీయం అన్నారు. కలల ప్రాజెక్టును ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో తొలుత పూర్తిచేయించి, ప్రారంభోత్సవం చేస్తున్నందుకుగానూ ఈ ప్రాంత ప్రజలంతా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరముందన్నారు. విద్యారంగంలో దేశానికి దిక్సూచిగా ఆరుట్ల స్కూల్ నిలుస్తుందని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన అప్పులతో రాష్ట్రం అనేక సమస్యల్లో కూరుకుపోయిందని ఆయన వివరించారు. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన వారు మాటలతో బెదిరించాలని చూస్తే భయపడే వారు లేరని హెచ్చరించారు. ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమాన్ని కొనసాగిస్తూ తమ ప్రభుత్వం తెలంగాణ వికాసం దిశగా కృషి చేస్తోందని చెప్పారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగబోదని, తనను నమ్మిన నియోజకవర్గ ప్రజల కోసమే నిరంతరం పనిచేస్తానని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.



# దైవదర్శనానికి వెళ్లి.... తిరిగిరాని లోకాలకు

- శంషాబాద్ పరిధిలోని ఊటుపల్లి లో విషాదం
- పూరి జగన్నాథ్ తీర్థయాత్రకు వెళ్లి గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన బ్యాంకు సెక్యూరిటీ గార్డు రాజేందర్ గౌడ్
- శంషాబాద్ లోని బ్యాంక్ ఆఫ్ బరోడా లో సెక్యూరిటీ గార్డ్ గా ఉద్యోగం చేస్తున్న నాయిని రాజేందర్ గౌడ్
- గతంలో సీఆర్పీఎఫ్ లో జవానుగా పనిచేసే రిటైర్డ్ అయిన మృతుడు నాయిని రాజేందర్ గౌడ్





**రాజేంద్రనగర్, జూన్ 17 (నగరనిజం ప్రతినిధి):** తీర్థయాత్ర కని శంషాబాద్ నుండి పూరీ జగన్నాథ్ ఆలయానికి వెళ్లిన బ్యాంక్ ఆఫ్ బరోడా సెక్యూరిటీ గార్డు నాయిని రాజేందర్ గౌడ్ గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయాడు. బంధుమిత్రుల తో కలిసి తీర్థయాత్రకు వెళ్లిన రాజేందర్ గౌడ్ గుండెపోటుతో ప్రాణాలు కోల్పోవడంతో శంషాబాద్ పరిధి లోని ఊటుపల్లిలో విషాదం చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని ఊటుపల్లి ప్రాంతానికి చెందిన మృతుడు నాయిని రాజేందర్ గౌడ్.... గతంలో సీఆర్పీఎఫ్ లో జవానుగా పనిచేసి రిటైర్డ్ అయ్యారు. ఈ మేరకు గత కొంతకాలంగా ఆయన శంషాబాద్ లోని బ్యాంక్ ఆఫ్ బరోడా లో సెక్యూరిటీ గార్డుగా ఉద్యోగం చేస్తున్నాడు. అయి తే గత నాలుగు రోజుల క్రితం కుటుంబ సభ్యులు, బంధుమి త్రులతో కలిసి తీర్థయాత్రకు వెళ్లాడు నాయిని రాజేందర్ గౌడ్. ఈ మేరకు అందరూ కలిసి ఒరిస్సా రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పూరీ జగన్నాథ్ ఆలయానికి వెళ్లారు. అయితే దైవదర్శనానికి వెళ్తున్న క్రమంలో ఉన్నట్లుండి నాయిని రాజేందర్ గౌడ్ కు గుండెపోటు రావడంతో కుప్ప కూలిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే రాజేందర్ గౌడ్ తుది శ్వాస విడిచినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో నాయిని రాజేందర్ గౌడ్ కుటుంబం తో పాటు శంషాబాద్ లోని బ్యాంక్ ఆఫ్ బరోడా లో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. తీర్థయాత్రకు వెళ్లిన తమ బ్యాంకు ఉద్యోగి నాయిని రాజేందర్ గౌడ్ గుండెపో టుతో మృతి చెందడం పట్ల బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మరోవైపు రాజేందర్ మృతితో శంషాబాద్ పరిధిలోని ఊటుపల్లిలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. అందరితో కలివిడిగా మెలిగే రాజేందర్ గౌడ్.... తీర్థయాత్రకు వెళ్లి ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు విచారం వ్యక్తం చేశారు.

## రాయికల్ పోలీసుల నిఘా పటిష్టం




**రాయికల్, జూన్ 17, (నగర నిజం) :** జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు రాయికల్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రజలకు భద్రత కల్పించేందుకు నిరంతరం గస్తీ నిర్వహిస్తూ, సమస్యలపై వెంటనే స్పందించేలా చర్యలు తీసుకుంటున్నారు.రాయికల్ ఎస్సై సుధీర్ రావు నగర నిజం ప్రతినిధితో మాట్లాడుతూ... తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్, జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలు, సూచనల మేరకు రాయికల్ మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో పటిష్ట భద్రతా చర్యలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ సూచించే నియమ నిబంధనలను ప్రజలు తప్పనిసరిగా పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల హక్కులు, భద్రత పరిరక్షణ తమ బాధ్యత అని పేర్కొన్నారు. సైబర్ నేరాల నివారణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల అరికట్టడంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులను పిలిపించి అవగాహన కల్పిస్తూ నివారణ చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.గ్రామాల్లో పోలీసు సిబ్బంది పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ప్రజలకు సూచించారు.

## 21 న బాసర సరస్వతి సన్నిధి లో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక ధార్మిక సాంస్కృత కార్యక్రమములు



**బాసర జూన్ 17 :**శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలోని జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపంలో గల శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ ము కోటి పార్థివశివలింగ శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగమందిర మాసోత్సవం సందర్భంగా 21న ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. ముందుగా దీపారాధన, కలశ స్థాపన ,విఘ్నేశ్వరశ్వర పూజ ,కోటి పార్థివ లింగ , శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకం పుష్పార్చన , బిల్వార్చన , గోపూజ ,గణపతి, నవగ్రహ, రుద్రహోమములు, భూదాన సంకల్ప పూజ, మహా అన్నదానమునిర్వహించనున్నారు.సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భువనగిరి వాస్తవ్యులు ప్రముఖ నాట్య కళాకారిణి సిరి కూచిపూడి నృత్య నిలయం వ్యవస్థాపక అధ్యక్షులు నాట్య గురువులు శ్రీ అనూష గణేష్ శిష్య బృందముచే నృత్య ప్రదర్శన మరియు అష్టావధాన కార్యక్రమం నిర్వహించినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ తెలిపారు.ఆసక్తిలవారు 99483 32032 సంప్రదించాలని నిర్వాహకులు ,వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథశర్మ సంధ్య దంపతులు కోరారు.

## బలవంతపు భూసేకరణ ఆపాలని సీఎంకు వినతి



**ఇబ్రహీంపట్నం, జూన్ 17 ( నగరనిజం ) :** ఫ్యూచర్ సిటీ పేరుతో బలవంతపు భూసేకరణ ఆపాలని బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి సీపీఐ(ఎం) నాయకులు వినతి పత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ...ఫ్యూచర్ సిటీ పేరుతో బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఫార్మాసిటీ నిషేధిత జాబితాలో నుంచి రైతుల పేర్లను తొలగించాలని కోరారు. రామోజీ ఫిలింసిటీ, ఫ్యాబ్ సిటీలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లాలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. పలు గ్రామాలకు సీసీ రోడ్లు మంజూరు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతాంగ సమస్యలను పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోడ సామెల్, దుబ్బాక రామచందర్, కందుకూరి జగన్, జిల్లా కమిటీ సభ్యులు రావుల జంగయ్య, అల్లంపల్లి నర్సింహా, తదితరులున్నారు.

## భూపతిపూర్‌లో విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ



**రాయికల్ జూన్ 17, (నగర నిజం):** నూతన విద్యా సంవత్సరం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్‌లో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు గ్రామ సర్పంచ్ గుర్రం భావన మహేందర్, ఉప సర్పంచ్ మూగల సంజీవ్ చారి చేతుల మీదుగా పుస్తకాలు అందజే శారు. ఈ సందర్భంగా ఇంచార్జి ప్రధానోపాధ్యా యులు బొల్లె చిన్నయ్య మాట్లాడుతూ విద్యార్థులు గత ఫలితాలను స్ఫూర్తిగా తీసుకుని మరింత కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయుల మార్గదర్శకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోతుకుంట గర్ల్స్ హాస్టల్‌ను సందర్శించిన ఎంపీడీఓ జలందర్ రెడ్డి



**వలిగొండ జూన్ 17( నగర నిజం)**మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓజి. జలందర్ రెడ్డి గారు బుధవారం లోతుకుంట గర్ల్స్ హాస్టల్‌ను సందర్శించి హాస్టల్ నిర్వహణ, విద్యార్థినుల సంక్షేమంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా హాస్టల్‌లో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లను పరిశీలించిన ఆయన, వాటి నిర్వహణ తీరుపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్ ప్రాంగణంలోని పరిశుభ్రత, స్టోర్ రూములు, తరగతి గదులు, వసతి గదులు మరియు ఇతర మౌలిక సదుపాయాలను తనిఖీ చేసి అవసరమైన సూచనలు చేశారు.హాస్టల్‌లో ఇటీవల చేరిన కొత్త విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడిన ఎంపీడీఓ, వారి విద్యాభ్యాసం, సౌకర్యాల గురించి ఆరా తీశారు. విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, విద్య ద్వారానే మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవడం సాధ్యమవుతుందని ప్రోత్సహించారు.విద్యార్థినుల సంక్షేమం, హాస్టల్‌లో మెరుగైన వసతుల కల్పనకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జలందర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి కులాయి ద్వారా సురక్షితమైన త్రాగునీటిని అందజేస్తాం

- బాకారం జాగిర్ గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్



**మొయినాబాద్, జూన్ 17(నగర నిజం):** గ్రామ ప్రజలకు ప్రతి ఇంటికి కులాయి ద్వారా సురక్షితమైన నీటిని అందించాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం ప్రారంభించిన ప్రతిష్టాత్మకమైన పథకం జల్ జీవన్ మిషన్ అని బాకారం జాగీర్ గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని బాకారం జాగీర్ గ్రామపంచాయతీ పరిధిలో మిషన్ భగీరథ డిఈ హారిక, ఏఈలు వెంకటేశ్వర్లు,ప్రియదర్శిన,ఉప సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి మరియు వార్డు సభ్యులతో కలిసి జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అనంతరం మంచినీటి పథకం కింద జల్ జీవన్ మిషన్ పథకంపై గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ ముఖ్య ఉద్దేశం ప్రతి ఇంటికి రోజుకు 50 లీటర్ల చొప్పున ఎల్.పి.డి.సి నాణ్యమైన తాగునీటి ని అందించడం లక్ష్యమని వారు తెలిపారు. ఈ యొక్క పథకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేంద్ర బడ్జెట్ లో ఈ యొక్క మిషన్ కోసం ప్రత్యేక నిధులు కేటాయించి ఈ పథకానికి జల్ శక్తి మంతుత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ యొక్క జల్ జీవన్ మిషన్ సారీ అమలవుతుందని మరి తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు తాగునీటి సరఫరా వ్యవస్థను సుస్థిరం చేయడం, నీటి సంరక్షణ మరియు వర్షపు నీటి సేకరణ పరి ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు. బాకారం జాగీర్ గ్రామపంచాయతీ పరిధిలో దాదాపుగా 7 వందల నల్ల కలెక్షన్ లు ఉన్నాయని ప్రతి ఇంటికి నల్ల ద్వారా నీటిని అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. అలాగే గ్రామంలో ఎన్నో ఏళ్ల తరబడి ఉన్న వాటర్ ట్యాంక్ శిథిలావస్థలకు చేరడంతో మిషన్ భగీరథ అధికారులను నూతన వాటర్ ట్యాంకులు నిర్మించాలని కోరారు. దానికి అధికారులు అనుకూలంగా స్పందించి తొందర్లోనే ఈ యొక్క వాటర్ ట్యాంక్ నూతన ఇంకా ఏర్పాటు కోసం మంజూరు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరి, వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి, రాయనోళ్ల ఉపేందర్ యాదవ్, బంధి అనిల్ కుమార్, కొండకల్ల రవి,మడి దినేశ్ రెడ్డి, మరియు పి. రాఘవరెడ్డి, కొండకల్ల శ్రీకాంత్, కొండకల్ల మహేందర్, కరోబర్ జగన్నాథ్, మరియు మిషన్ భగీరథ సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కట్టంగూర్‌లో పూర్వ ప్రాథమిక పాఠశాల ప్రారంభం




**కట్టంగూర్,నగర నిజం: :** ప్రయివేట్ పాఠశా లలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా నాణ్యమైన విద్య అందరికీ అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పూర్వ ప్రాథమిక విద్య నర్సరీ,ఎల్‌కేజీ,యుకేజీలను ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిం చింది. కట్టంగూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంజ య్య పాల్గొని మాట్లాడారు. విద్య ఒక్కటే జీవితాలను సమూలంగా మార్చగలదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కూడా భవిష్యత్తులో ప్రధాని, ముఖ్యమంత్రి, ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు, ప్రజాప్రతినిధులు కావ చ్చని ఆయన చెప్పారు. సర్పంచ్ శ్యామల శేఖర్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదవడా న్ని ఎవరూ చిన్నతనంగా భావించవద్దని సూచిం చారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్య మైన అందు తుందని ఆమె పెర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చందపాక నరేష్ మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యను బోధించడానికి టీచర్లు, ఆయాలు అవసరం అని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోని దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంజయ్య ,సర్పంచ్ శ్యామల శేఖర్, ప్రధానోపాధ్యాయుడు చందపాక నరేష్, ఉపాధ్యాయులు ఝాన్సీలక్ష్మి, నీలిమ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నగరనిజం

18 గురువారం, జూన్ 2026

## పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోటే శ్రీశైలం



**ఇబ్రహీంపట్నం, జూన్ 17 ( నగరనిజం ) :** ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల కు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోటే శ్రీశైలం అన్నారు. యాచారం మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన లిక్కి లక్ష్మమ్మ, మక్కపల్లి రవీందర్, బేత బౌరమ్మలకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోటే శ్రీశైలం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందుతు న్నారని అన్నారు. ఆరోగ్య శ్రీ పథకంలో కవరేజ్ లేని వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సంక్షేమ పథకాలు పేదలకు బాసటగా నిలుస్తున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత అండగా నిలుస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో నేరుగా ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ప్రజా ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని చెప్పారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను సమర్థవంతంగా నెరవేరుస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్, ఉపసర్పంచ్ మధుకర్ రెడ్డి, వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బయాలజీ, పీటీ ఉపాధ్యాయులు లేక ఇబ్బందులు పడుతున్న అండాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**మొయినాబాద్, జూన్ 17(నగర నిజం):** ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో అండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యా పరిస్థితులు, మౌలిక వసతులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ప్రతి విద్యార్థికి సమాన విద్యా అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.సర్వేలో పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ పోరాటం చేస్తుందని తెలిపారు. విద్య హక్కు సాధన కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల నాయకులు వికాస్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఊటుపల్లిలో ఫిరంగినాలా కబ్జాదారులపై చర్యలు తీసుకోండి





- శంషాబాద్ ఎమ్మార్వో అమరలింగం గౌడ్ కు స్థానిక నేతల ఫిర్యాదు
- విచారించి చర్యలు తీసుకుంటామన్న ఎమ్మార్వో

**రాజేంద్రనగర్, జూన్ 17 (నగరనిజం ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని ఊటుపల్లి వద్ద ఫిరంగి నాలా (పెద్ద కాలువ) ను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువు స్థానిక నేతలు ఎమ్మార్వో అమరలింగం గౌడ్ కు ఫిర్యాదు చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో రెచ్చిపో తున్న కబ్జాదారులు..... ఫిరంగినాలాను రెండు వైపులా ఆక్రమించుకొని ప్రహరి గోడలు నిర్మించుకుంటున్నారని వారు బుధవారం నాడు ఎమ్మార్వో కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. శంషాబాద్ పరిధిలోని ఊటుపల్లి వద్ద సర్వే నంబర్లు 29,30 లలో ఫిరంగి నాలా (పెద్ద కాలువ) ఉన్నట్లు ఊటుపల్లి మాజీ ఉపసర్పంచ్ జి కృష్ణకుమార్, గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు కొమ్మూరి మనోహర్ గౌడ్, ఎం పాండు తదితరులు శంషాబాద్ ఎమ్మార్వో అమరలింగం గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. అయితే భూముల ధరలు విపరీతంగా పెరగడంతో ఫిరంగి నాలా (పెద్ద కాలువ) కు రెండువైపులా భూములు కొనుగోలు చేసిన కొందరు అక్రమంగా కాలువ స్థలాన్ని కబ్జా చేస్తున్నారని వారు ఎమ్మార్వోకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. ఈ నేపథ్యంలో కోట్లాది రూపాయల విలువచేసే ఫిరంగి నాలా భూములను ఆక్రమించుకుంటున్న అక్రమార్కులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కృష్ణ కుమార్, కొమ్మూరి మనోహర్ గౌడ్, పాండు తదితరులు ఎమ్మార్వో అమరలింగం గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. కబ్జాదారుల చెర నుండి ఫిరంగి నాలాకు విముక్తి కల్పించాలని, నాలా పరిరక్షణకు చర్యలు చేపట్టాలని వారు ఎమ్మార్వో కు విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ఎమ్మార్వో అమరలింగం గౌడ్... ఈ వ్యవహారంపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యం

- కర్ణంగూడ గ్రామ సర్పంచ్ వంగేటి తిరుమల్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, జూన్ 17 ( నగరనిజం ) :** ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇండ్లు ప్రజల ఇంటింట సౌభాగ్యాన్ని అందిస్తుందని కర్ణంగూడ గ్రామ సర్పంచ్ వంగేటి తిరుమల్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని కర్ణంగూడ గ్రామంలో పండాల రమణమ్మ - సత్తయ్య నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి గ్రామ సర్పంచ్ వంగేటి తిరుమల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు మెచ్చి, ఆశీర్వదించిన ప్రజా ప్రభుత్వంలోనే ప్రజలందరూ సంతోషంగా ఉంటున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి మాటను అమలుచేస్తూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలు ఎల్లప్పుడూ సేవ చేసే నేతలకు, ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి చేసే వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటూ రానున్న ఎన్నికల్లో కూడ ఆశీర్వదించాలని కోరారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల అవసరాలు తీర్చే వారినే ప్రజాప్రతినిధులు అంటారని పేర్కొన్నారు. గ్రామ ప్రజల కళ్ళల్లో ఆనందం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామానికి పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యంపల్ల రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా సూరినేని అరుణ్ రావు



**కోరుట్ల జూన్,17 (నగర నిజం):** కోరుట్ల మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా గుమ్ములాపూర్ గ్రామ ఉప సర్పంచ్ సూరినేని అరుణ్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షురాలిగా ఐలాపూర్ గ్రామ ఉప సర్పంచ్ వనపర్తి సౌమ్య క్రాంతిని ఎన్నుకున్నారు. మండలంలోని ఉప సర్పంచ్ల సమావేశంలో ఈ ఎన్నిక నిర్వహించగా సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు, ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ఉప సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికైన వారికి పలువురు ప్రజాప్రతినిధులు, ఉప సర్పంచ్లు శుభాకాంక్షలు తెలిపారు.

# తప్పిపోయిన చిన్నారిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించిన మేడ్చల్ పోలీసులు







- ప్రజల సహకారం - పోలీసుల చొరవతో గంటల్లోనే కుటుంబానికి చేరిన బాలుడు

**మేడ్చల్, జూన్ 17 (నగర నిజం):** ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేస్తున్న మేడ్చల్ పోలీసు లు మరోసారి తమ అప్రమత్తత, సేవాభావాన్ని చాటుకున్నారు. మేడ్చల్ మార్కెట్ ప్రాంతంలో తప్పిపోయి ఒంటరిగా కనిపించిన ఒకటిన్నర సంవత్సరాల బాలుడిని గుర్తించి, అతని తల్లిదండ్రులనుగుర్తించి క్షేమంగా అప్పగించ డం ద్వారా పోలీసు శాఖపై ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచారు. వివరాల్లోకి వెళితే, మేడ్చల్ మార్కెట్ ప్రాంతంలో ఓ చిన్నారి ఒంటరిగా తిరుగుతూ కనిపించడంతో స్థానికు లు ఆందోళన చెందారు. చిన్నారి వద్ద తల్లిదం డ్రులు లేదా సంరక్షకులు ఎవరూ కనిపించక పోవడంతో వెంటనే మేడ్చల్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందు కున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చిన్నారిని సురక్షితంగా తమ సంరక్షణలోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చిన్నారి వయస్సు కేవలం ఒకటిన్నర సంవత్సరం మాత్రమే కావడంతో అతని వివరాలను తెలుసుకోవడం కష్టంగా మారింది. దీంతో పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకుని బాలుడి ఫోటోను స్థానిక వాట్సాప్ గ్రూపులు, కమ్యూనిటీ నెట్‌వర్క్‌లు, పోలీసు సమాచార వ్యవస్థల ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. అదే సమయంలో మార్కెట్ ప్రాంతం మరియు పరిసర ప్రాంతాల్లో విచారణ చేపట్టి చిన్నారి కుటుంబ సభ్యుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల వేగవంతమైన చర్యలు, ప్రజల సహకారం ఫలించి కొద్ది సమయంలోనే చిన్నారి తల్లిదండ్రుల ఆచూకీ లభించింది. అనంతరం వారిని మేడ్చల్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, అవసరమైన ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత చిన్నారిని క్షేమంగా వారి చేతికి అప్పగించారు. తమ బిడ్డ సురక్షితంగా తిరిగి దక్కడంతో చిన్నారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ మేడ్చల్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. సమయానికి స్పందించి తమ కుటుంబాన్ని మళ్లీ ఒక్కటి చేసిన పోలీసుల సేవలను అభినందించారు. ఈ సందర్భంగా మేడ్చల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అద్దాని సత్యనారాయణ మాట్లాడుతూ, చిన్నారులు లేదా వృద్ధులు తప్పిపోయినట్లు, అనాథలా కనిపించినట్లు గమనించినప్పుడు ప్రజలు ఆలస్యం చేయకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల సహకారం ఉంటే ఇలాంటి ఘటనల్లో మరింత వేగంగా స్పందించి కుటుంబాలను కలిపే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పోలీసుల మానవతా దృక్పథం, బాధ్యతాయుతమైన విధుల నిర్వహణకు ఈ ఘటన మరో ఉదాహరణగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడుతు న్నారు. చిన్నారి క్షేమంగా తల్లిదండ్రుల వద్దకు చేరుకోవడంతో కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు కూడా ఊపిరి పీల్చుకున్నారు.

## యూనియన్ల పేరుతో వసూళ్లకు పాల్పడితే ఖబర్దార్

- సీపీఐ రాష్ట్ర నేత పానుగంటి పర్వతాలు
- శంషాబాద్ ఎలైట్ హోటల్ లో సీపీఐ మండల కార్యదర్శి నర్రాగిరి ఆధ్వర్యంలో మీడియా సమావేశం
- అక్రమ వసూళ్లపై భగ్గుమన్న సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు
- చేతనైతే కార్మికుల సమస్యలపై పోరాడాలని సూచన



**రాజేంద్రనగర్, జూన్ 17 (నగరనిజం ప్రతినిధి)** కార్మికుల సంక్షేమం కోసం ఏనాడు పోరాటాలు చేయని నాయకులు యూనియన్ల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే సహించేది లేదని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు తీవ్రంగా హెచ్చరించారు. చేతనైతే కార్మికుల సంక్షేమం కోసం, లేబర్ అడ్డాల వద్ద కార్మికులకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పన కోసం పోరాటాలు చేయాలి తప్ప యూనియన్ల ముసుగులో బలవంతపు వసూళ్లకు పాల్పడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. బుధవారం నాడు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ ఎలైట్ హోటల్ లో సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రాగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి, ఏఐటీయూసీ శంషాబాద్ మండల కార్యదర్శి గిలకరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పానుగంటి పర్వతాలు..... అక్రమ వసూళ్లపై భగ్గుమన్నారు. కార్మికుల సంక్షేమం తో పాటు కార్మికుల అపరిష్కృత సమస్యలపై సీపీఐ, ఏఐటీయూసీ నిరంతర పోరాటాలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. శంషాబాద్ లో ప్రధానంగా లేబర్ అడ్డాల వద్ద కార్మికులకు కావాల్సిన కనీస మౌలిక సదుపాయాల కోసం తాము అలుపెరుగని పోరాటం కొనసాగిస్తున్నట్లు వివరించారు. అయితే ఇటీవల కాలంలో కొందరు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం పాటుపడతామని నమ్మ బలుకుతూ యూనియన్ల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని పర్వతాలు ఆరోపించారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న నాయకులు చేతనైతే కార్మికుల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలి తప్ప యూనియన్ల ముసుగులో బలవంతంగా అక్రమ వసూళ్లకు పాల్పడడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. బిఓసి యాక్టు ప్రకారం లేబర్ అడ్డాల వద్ద కార్మికులకు కావాలసిన కనీస వసతుల కోసం వారిలో చైతన్యం నింపడానికి నిరంతరం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పానుగంటి పర్వతాలు గుర్తు చేశారు. కార్మికుల పక్షాన నిలబడి చిత్తశుద్ధితో నిరంతర పోరాటాలు కొనసాగిస్తున్నది ఒక్క ఏఐటీయూసీ మాత్రమేనని ఆయన నొక్కి చెప్పారు. అయితే ఏనాడు కూడా కార్మికుల సమస్యలపై పోరాటాలు చేయని కొందరు యూనియన్ల పేరుతో కార్మికులతో పాటు భవన నిర్మాణ కాంట్రాక్టర్లు, మేస్త్రీల వద్ద బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని పానుగంటి పర్వతాలు ఆరోపించారు. సభ్యత్వ రుసుం చెల్లించాలని, తమ కార్యాలయాలకు రాకపోతే వారిని మేస్త్రీలుగా గుర్తించమని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమం పట్ల వారికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కార్మికుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తే ఏఐటీయూసీ మద్దతు ఇస్తుందన్నారు. కార్మిక సంఘాల ముసుగులో అక్రమ వసూళ్లకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన భవన నిర్మాణ కార్మికులకు సూచించారు. మరోవైపు శంషాబాద్ లోని లేబర్ అడ్డా వద్ద కనీస మౌలిక సదుపాయాలు కల్పించే వరకు ఏఐటీయూసీ పోరాటాలు కొనసాగిస్తుందని పర్వతాలు ప్రకటించారు.

నగరనిజం


18 గురువారం, జూన్ 2026

# తీగల శివ ముదిరాజ్‌ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- శంషాబాద్‌లో ఘనంగా కాంగ్రెస్ నేత తీగల శివ ముదిరాజ్ జన్మదిన వేడుకలు
- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



**రాజేంద్రనగర్, జూన్ 17 (నగరనిజం ప్రతినిధి)** రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో కాంగ్రెస్ నేత, సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు హాజరైన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితర కాంగ్రెస్ నేతలు, ప్రజా ప్రతినిధులు.... తీగల శివ ముదిరాజ్ ను ఆశీర్వదించి అభినందనలు తెలిపారు. శంషాబాద్ పరిధిలోని రాయల్ విల్లా కాలనీకి చెందిన కాంగ్రెస్ నేత, సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్ జన్మదిన వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి.



ఈ వేడుకలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా..... పార్టీ సీనియర్ నేతలు ఆర్ గణేష్ గుప్తా, దూడల వెంకటేష్ గౌడ్, కొలను మహేందర్ రెడ్డి, నర్కూడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్, సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ మేరకు నేతల సమక్షంలో శివ ముదిరాజ్ కేక్ కట్ చేసి తన జన్మదిన వేడుకలను ఆడంబరంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితర నేతలు తీగల శివ ముదిరాజ్ ను శాలువా కప్పి భారీ గజమాలతో సన్మానించారు. కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్.... దేవుడి ఆశీస్సులతో తీగల శివ ముదిరాజ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఆయన మంచి రాజకీయ భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. మరోవైపు తన జన్మదిన వేడుకలకు హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితర నేతలకు తీగల శివ ముదిరాజ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు తీగల శివ ముదిరాజ్.

## సౌత్ కమలానగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన - తుంగతుర్తి రవి





**మేడిపల్లి :17జూన్ (నగర నిజం ):** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లి సౌత్ కమలానగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఇటీవల ఎన్నుకున్నారు. కాలనీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో అందరూ భాగస్వాములు కావాలని నూతన కార్యవర్గం పిలుపునిచ్చింది. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా కోకల ప్రకాష్ గుప్తా, జనరల్ సెక్రటరీగా డీ.ఎస్. నాయక్, ట్రెజరర్‌గా మార్క్ వెంకటేశం, వైస్ ప్రెసిడెంట్లుగా గుత్తికొండ వెంకటేష్, మహమ్మద్ మాసం అలీ, జాయింట్ సెక్రటరీలుగా టి. రామారావు, ఏ. నరేందర్, కల్చరల్ సెక్రటరీగా వి. నిరంజన్ మల్లేశం, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కృష్ణ కిషోర్, పవన్ గౌడ్ ఎన్నికయ్యారు. అడ్వైజర్లుగా హేమంత్ రెడ్డి, పరమేష్ గౌడ్, ఉపేందర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జి. నరేందర్ రెడ్డి, సీహెచ్. యాదగిరి, శ్రీనివాసచారి, నవీన్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాల అమలులో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. కాలనీ ప్రజల సంక్షేమం కోసం నూతన కార్యవర్గం సమిష్టిగా పనిచేసి ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో కాలనీ మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, కిషోర్, నర్సింహా మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ వ్యవస్థకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ మునగపాటి నవీన్



**మహేశ్వరం జూన్ 17, (నగరనిజం) :** మహేశ్వరం గ్రామంలో వర్షాకాలంలో వరద నీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోని 11 వార్డులో 3 లక్షల నిధులతో అలాగే ఎనిమిదో వార్డులో రెండు లక్షల నిధులతో మొత్తం పంచాయతీ నిధులు ఐదు లక్షలతో నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. దశలవారీగా గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేస్తామని చెప్పారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, డ్రైనేజీ వ్యవస్థ పూర్తయిన తర్వాత వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరమని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ జోరల రమేష్ వార్డు మెంబర్స్ స్వర్ణగంటి సంజీవ మహమ్మద్ అజం. చంద్రమౌళి వీరి బాబు కాకి పరమేష్. మాజీ సర్పంచ్ స్వర్ణ గంటి ఆనందం, నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, దుడ్డు కృష్ణ, మాజీ కోఆప్షన్ నెంబర్ ఆదిల్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్‌లోని జన సమితి మహిళా కార్యాలయంను ఘనంగా ప్రారంభించిన ప్రొఫెసర్‌డ ఎమ్మెల్సీ కోదండరాం మరియు ప్రొఫెసర్ లక్ష్మి





**నాగోల్; జూన్, 17 (నగర నిజం)** తెలంగాణ జన సమితి మహిళా కార్యాలయంను ముఖ్య అతిధి గా విచ్చేసిన శ్రీ జూతీశీటట కోదండరాం ఎమ్మెల్సీ మరియు శ్రీమతి ప్రొఫెసర్ లక్ష్మి చేతుల మీదగా ప్రారంభోత్సవ ము చేయడము జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఆహ్వానించిన సత్తురి పుష్పనీల గౌడ్ టీజెస్ ఆర్గనైసింగ్ సెక్రటరీ, ప్రారంభోత్సవంలో రిబ్బన్ కట్ చేసినా శ్రీ కోదండరాం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ,మరియు తెలంగాణ ఉద్యమం వీరలుకు పూలుమాలల తో సత్కరించి జ్యోతి వెలిగించి అమరవీరలుకు నివాళులు అర్పించినారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు రాంచందర్ టీజెస్ జెనరల్ సెక్రటరీ గ్రేటర్ గ్రేటర్ హైదరాబాద్,మనే పల్లీ లక్ష్మణ్ గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్,కుళభూషణ్,కన్నయ్య,రాపోల్‌కృష్ణ,బాలరాజు, సక్కుబై సంగారెడ్డి మహిళా అధ్యక్షులు,రాణి కామారెడ్డి మహిళా అధ్యక్షులు,నిర్మల,కమ్మరి గౌరీ,రేఖ,శాంతిబాయ్,భూపాలపల్లి మహిళా అధ్యక్షులు లావణ్య,నిర్మలరెడ్డి రంగా రెడ్డి మహిళా నాయకురాలు ,అదే విధంగా మహిళలు, విద్యార్థి నాయకలు ఒవఅఖశీ సీనియర్ సిటిజన్స్, 100 మంది పైగా మెంబర్షిప్ తీసుకోవడం జరిగింది. అలాగే శ్రీ కోదండ రామ్ సార్ మీద గౌరవంతో కాలనీలోని మహిళా సంఘాలు సభ్యులు ,విద్యార్థి నాయకలు, రిటైర్డ్ ఎంప్లాయిస్,వివిధ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మెంబర్షిప్ తీసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమమును విజయవంతం చేసిన సత్తురి పుష్ప నీలా గౌడ్ ను అభినందించారు.



## అయోధ్య ఎంపీ యూపీఎస్‌లో ఉచిత పుస్తకాల పంపిణీ





**రాయికల్ జూన్,17 (నగర నిజం):** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అయోధ్య ఎంపీ యూపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిపురం లక్ష్మీ గంగాధర్ పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ ప్రజా ప్రతినిధులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల సమతుల్య వినియోగంపై రైతులకు అవగాహన



**మహబూబ్ నగర్, జూన్ 17, (నగర నిజం) :** ఎరువుల సమతుల్య వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణపై రైతులకు అవగాహన కల్పించేందుకు భారత వ్యవసాయ పరిశోధన మండలి ఆధ్వర్యంలోని ఐసీఏఆర్–సీఆర్ఐడీఏ సంస్థ మహబూబ్ నగర్ జిల్లా నవాబు పేట మండలంలోని సిద్దోటం గ్రామంలో బుధవారం విస్తృత అవగాహన కార్యక్రమం చేపట్టింది. భారత ప్రభుత్వం, భారత వ్యవసాయ పరిశోధన మండలి పిలుపు మేరకు రైతుల్లో సమతుల్య ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ 'సేవ్ ది ఫీల్డ్ ప్రచార కార్యక్రమం–2026'లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 40 మంది మహిళా రైతులతో సహా మొత్తం 60 మంది రైతులు పాల్గొన్నారు. నేల పరీక్ష ఆధారంగా ఎరువులను వినియోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు, నేల పరీక్ష ఆవశ్యకతపై రైతులకు వివరించారు. సమీకృత పోషక నిర్వహణ, సేంద్రియ సవరణల వినియోగం, జీవ ఎరువుల ప్రాధాన్యతపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. జీవ ఎరువులతో విత్తన శుద్ధి చేసే విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించి రైతులకు సూచనలు అందించారు. పప్పుధాన్యాలు, పచ్చిరొట్ట పంటలు తదితర అనుకూల పంటలను సాగులో భాగం చేసుకోవడం ద్వారా పంటల వైవిధ్యీకరణ చేపట్టాలని రైతులను ప్రోత్సహించారు. సేంద్రియ ఎరువులు, కంపోస్ట్, వర్మీ కంపోస్ట్, పచ్చిరొట్ట ఎరువులు, జీవ ఎరువుల వినియోగం వల్ల నేల సారవంతత పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ టి.వి. ప్రసాద్, శాస్త్రవేత్త డాక్టర్ సవితా సంతోష్ సమన్వయం చేయగా, గ్రామ సర్పంచ్ మల్లేష్ గౌడ్ సహకరించారు. రైతులను సమీకరించి కార్యక్రమంలో చురుకైన భాగస్వామ్యాన్ని కల్పించినందుకు నిర్వాహకులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.




# కూన శ్రీశైలం గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

- మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా జన్మదిన వేడుకలు



**మేడ్చల్, జూన్ 17 (నగర నిజం):** కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ దీర్ఘాయుష్షుతో, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, గుండ్లపోచంపల్లి డివిజన్ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, ఉమ్మడి మాజీ మేడ్చల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్నాల వరదా రెడ్డి, మేడ్చల్ మాజీ కౌన్సిలర్ నడికోప్పు నాగరాజు (చాపరాజు), మాజీ ఏ–బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్ కుమార్, నడికోప్పు రంజిత్ ముదిరాజ్, తొంట యాదయ్య, మిర్యాల గణేష్, కృష్ణ, రంజిత్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కూన శ్రీశైలం గౌడ్ ప్రజలతో మమేకమై పనిచేసే నాయకుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఇనాంగూడ, అబ్దుల్లాపూర్ మెట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత



**అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 17, (నగర నిజం) :** వృక్షాల కొమ్మల తొలగింపు పనుల నేపథ్యంలో ఇనాంగూడ, అబ్దుల్లాపూర్ మెట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారి నరేందర్ నాయక్ తెలిపారు. ఇనాంగూడ ప్రాంతంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు కూడా ఈ అంతరాయం వర్తిస్తుందని అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా అబ్దుల్లాపూర్ మెట్, కవాడిపల్లి ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. పరిశ్రమలు, వ్యవసాయ అవసరాలకు సంబంధించిన విద్యుత్ సరఫరా కూడా ఈ సమయంలో నిలిపివేయబడుతుందని వెల్లడించారు. ప్రజలు, రైతులు, పరిశ్రమల యజమానులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని విద్యుత్ అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకుని తమ పనులను ప్రణాళిక చేసుకోవాలని అధికారులు సూచించారు.

# హయత్ నగర్-1 డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన లావణ్య



**హయత్ నగర్, జూన్ 17, (నగర నిజం) :** ఆర్టీసీ సంస్థలో ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా హయత్ నగర్-1 డిపో మేనేజర్‌గా విధులు నిర్వహించిన విజయ్ ముషీరాబాద్ డిపోకు బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో లావణ్య బుధవారం డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ హయత్ నగర్-1 డిపో ఇప్పటివరకు అన్ని విభాగాల్లో ముందంజలో నిలిచిందని, అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ డిపోను సంస్థలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని తెలిపారు. బదిలీపై వెళ్తున్న మేనేజర్ విజయ్‌కు, నూతనంగా బాధ్యతలు చేపట్టిన లావణ్యకు డిపో ఉద్యోగులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ మేనేజర్లు సరస్వతి, శ్రీనివాస్, నెహ్రూ, నరేష్, మైపాల్‌తో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

- **మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి**



**మహేశ్వరం జూన్ 17, (నగరనిజం) :** నేడు (గురువారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. చెట్ల కొమ్మల తొలగించడం కోసం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సర్దార్ నగర్ తుక్కుగూడ ప్రాంతంలోని లక్ష్మీ నగర్ జెకె సూపర్ మార్కెట్ ఏరియా డీసీపీ ఆఫీస్ ఏరియా గీతిక విల్లాస్ స్పీడ్ ఇన్ఫ్రా విల్లాస్ ప్రాంతాల్లో అంతరాయం ఏర్పడుతుందన్నారు. అలాగే మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సూర్యాగిరి ఎల్లమ్మ టెంపుల్ ఏరియా ఆరెంజ్ విల్లాస్ వెంకటేశ్వర విల్లాస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ముకునూరు గ్రామ సర్పంచ్ సన్నాయిల శిల్ప ప్రేమాకర్

ఇబ్రహీంపట్నం / నగరనిజం

# సురక్షిత సమాజ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం కీలకం

- **ఎల్బీనగర్ డీసీపీ డాక్టర్ బి. అనురాధ ఐ.పి.యస్**




**నాగోల్; జూన్, 17 (నగర నిజం)** సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల భద్రత కోసం పోలీసులతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత ముఖ్యమని ఎల్బీనగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) డాక్టర్ బి. అనురాధ పేర్కొన్నారు. సమాజాన్ని మరింత సురక్షితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళవారం రాత్రి నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోఆపరేటివ్ బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నాగోల్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీ సురక్ష' అవగాహన కార్యక్రమానికి డీసీపీ డాక్టర్ బి. అనురాధ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల నగరంలోని పలు అపార్ట్‌మెంట్లు, నివాస గృహాల్లో చోటుచేసుకుంటున్న చోరీలు, హత్యలు వంటి ఘటనలను దృష్టిలో ఉంచుకుని మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో మే నెల నుంచి 'మీ సురక్ష' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి కాలనీ, అపార్ట్‌మెంట్, నివాస ప్రాంతాల్లో పనిచేసే సెక్యూరిటీ సిబ్బంది, హౌస్ కీపింగ్ సిబ్బంది, గృహ సహాయకులు, డ్రైవర్లు తదితర సేవకుల వివరాలను సేకరిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్బీనగర్ జోన్ పరిధిలో ఇప్పటివరకు ప్రజల సహకారంతో 2223మంది, పోలీసుల ద్వారా 9,940 మంది సేవకుల వివరాలను నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ సమాచారంతో ఏదైనా నేర ఘటన జరిగినప్పుడు అనుమానితులను గుర్తించడం, దర్యాప్తు వేగవంతం చేయడం, నేర నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలు తమ ప్రాంతాల్లో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించిన డీసీపీ, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, మహిళలపై వేధింపులు, అసాంఘిక కార్యకలాపాలు లేదా అనుమానాస్పద వ్యక్తుల సంచారం గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల నుంచి వచ్చే సమాచారం నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ప్రస్తుతం సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని ఆమె హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్‌లు లేదా వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకూడదని సూచించారు. సైబర్ మోసగాళ్ల వలలో చిక్కుకుని అనేక మంది ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని, అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ట్రాఫిక్ డీసీపీ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ.. రహదారి ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రాంగ్ రూట్ డ్రైవింగ్, నిర్లక్ష్యంగా వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ట్రాఫిక్ క్రమశిక్షణ పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ తగిన జరిమానాలు విధిస్తున్నామని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీ కోటేశ్వరరావు, ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, నాగోల్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ, పలువురు సీఐలు, ఎస్సైలు, షీ టీం సిబ్బంది, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పోలీసు వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని, సురక్షితమైన, నేరరహిత సమాజ నిర్మాణం అందరి సహకారంతోనే సాధ్యమవుతుందని డీసీపీ డాక్టర్ బి. అనురాధ స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమం ప్రజల్లో భద్రత, సైబర్ జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమాల పట్ల చైతన్యం పెంపొందించడంలో ఉపయోగపడిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.

# సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన మర్రి నిరంజన్ రెడ్డి


- **కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా టీపీఎస్ స్కూల్**
- **తెలంగాణ విద్యకు రోల్ మోడల్ గా ఆరుట్ల పబ్లిక్ స్కూల్**
- **టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నేత మర్రి నిరంజన్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం, జూన్ 17 ( నగరనిజం ) :** ఇబ్రహీం పట్నం నియోజకవర్గ పరిధిలోని ఆరుట్ల గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించి, ఆత్మీయంగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... విద్యారంగంలో సంస్కరణలు చేపట్టి, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను సరికొత్త దిశను నడిపించడానికి ప్రజాప్రభుత్వం తొలి అడుగుగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ కు నాంది పలికిందన్నారు. రాష్ట్రంలోని కార్పొరేట్ విద్యాసంస్థల కు దీటుగా అత్యాధునిక వసతులతో రూపొందించిన టీపీఎస్ తెలంగాణ విద్యారంగంలో నూతన విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టడం హర్షణీయం అన్నారు. రాష్ట్రంలోనే కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యను అందుబాటులో ఉంచాలానే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యా కమిషన్ ను ఏర్పాటు చేసి విద్యారంగ బలోపేతానికి కృషి చేస్తున్నారన్నారు. నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాసానికి సమాన ప్రాధాన్యతనిస్తూరన్నారు. ఆధునిక బోధన పద్ధతులు, సాంకేతిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచేలా తెలంగాణ విద్యకు రోల్ మోడల్ గా ఈ ఆరుట్ల పబ్లిక్ స్కూల్ రూపుదిద్దుకుంటుందన్నారు. ప్రీ - ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు సకల సౌకర్యాలు కల్పించి, అంతర్జాతీయ స్థాయిలో స్కూల్ ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారని చెప్పారు. విద్యార్థుల చక్కటి భవిష్యత్తుకు పునాదులు వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి మర్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అవినీతి నిర్మూలన కోసం టీజేఎస్ పోరాటం కొనసాగుతుంది: ఎమ్మెల్సీ కోదండరాం

- **నాగోల్‌లో టీజేఎస్ మహిళా కార్యాలయం ప్రారంభం -- పలువురు పార్టీ సభ్యత్వం స్వీకరణ**




**ఎల్బీనగర్, జూన్ 17 (నగర నిజం):** సమాజంలో అవినీతిని నిర్మూలించడమే లక్ష్యంగా తెలంగాణ జన సమితి (టీజేఎస్) పార్టీ ఆవిర్భవించిందని, ఆ లక్ష్యం సాధించే వరకు పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని టీజేఎస్ అధినేత, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. నాగోల్‌లో టీజేఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్తూరి పుష్పనీలా గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీజేఎస్ మహిళా కార్యాలయాన్ని ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ లక్ష్మీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌తో పాటు తెలంగాణ ఉద్యమ వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం సమక్షంలో రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్లు, విద్యావంతులు, మహిళలు టీజేఎస్ పార్టీలో చేరారు. అలాగే మమతానగర్‌కు చెందిన విద్యార్థి నాయకులు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు 100 మందికి పైగా టీజేఎస్ పార్టీ సభ్యత్వం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ మన్నేపల్లి లక్ష్మణ్, హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ కులభూషణ్, కన్నయ్య, రాపోలు కృష్ణ, బాలరాజు, సంగారెడ్డి మహిళా అధ్యక్షురాలు సక్కుబాయి, కామారెడ్డి మహిళా అధ్యక్షురాలు రాణి, భూపాలపల్లి మహిళా అధ్యక్షురాలు లావణ్య, రంగారెడ్డి మహిళా అధ్యక్షురాలు నిర్మలారెడ్డి, కమ్మరి గౌరీ తదితరులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల లో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ




**రాయికల్ జూన్,17 (నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు సదాశివ్, గ్రామ సర్పంచ్ ఎన్. శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సదాశివ్ మాట్లాడుతూ ....విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. పాఠశాలలో అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. సర్పంచ్ ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ.... విద్యార్థులు కష్టపడి చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, సదాశివ్, ఉపాధ్యాయులు రాజేశం, సర్పంచ్ శ్రీనివాస్ , ఆత్మ అధ్యక్షులు కాటిపల్లి గంగారెడ్డి , చిన్న లింబాద్రిగౌడ్ విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.



# సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ - 2026 అమలుపై మెదక్ జిల్లా ప్రజలకు అవగాహన

- కలిగి ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.





**మెదక్ బ్యూరో :నగర నిజం : 17 జూన్ 2026**భారత సుప్రీం కోర్టు ఆదేశాలు ప్రకారం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్– 2026 ఏప్రిల్, 1 2026 నుండి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చాయన్నారు.. మెదక్ జిల్లా లోని 492 గ్రామ పంచాయితీలలో ఈ నూతన నియమాల ప్రకారం ప్రతి ఇంటి వద్దనే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి గ్రామ పంచాయతీకి అందజేయడం తప్పనిసరి. అని తెలిపారు.చెత్తను వేరు చేయకుండ ఇస్తే గ్రామ పంచాయతీ సిబ్బంది తీసుకోరు. ఎవరైనా రోడ్లమీద చెత్త వేస్తే రూ.500/– ఫైన్ విధించ బడును. అని వివరించారు.గతంలో చెత్తను మూడు రకాలుగా వేరు చేసేవారు. అయితే ప్రస్తుతం నాలుగు రకాలుగా వర్గీకరించాలి.


**1. 566(తడి వ్యర్థాలు):**కట్ చేసిన కూరగాయల తొక్కలు, ఆహార అవశేషాలు, పండ్ల వ్యర్థాలు, పూలు, ఆకులు మరియు ఇతర జీవ వ్యర్థాలు.


**2. 5 66 (పొడి వ్యర్థాలు):**పేపర్, ప్లాస్టిక్, రబ్బరు, లోహాలు, గాజు, చెక్క, వస్త్రాలు మరియు ఇతర రీసైక్లింగ్ చేయదగిన వ్యర్థాలు.

**3. (పారిశుధ్య వ్యర్థాలు):** డైపర్లు, శానిటరీ న్యాప్కిన్లు, మాస్కులు, కండోమ్స్ మరియు ఇతర వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించిన వ్యర్థాలు.

**4. 5 5 5 (ప్రత్యేక సంరక్షణ వ్యర్థాలు):**వాడిన ఇంజెక్షన్లు, మెడికల్ వ్యర్థాలు, రసాయన మందుల ఖాళీ డబ్బాలు, రంగుల డబ్బాలు, బ్యాటరీలు, మొబైల్ చార్జర్లు, ఎలక్ట్రికల్ వైర్లు, కంప్యూటర్లు, ల్యాప్టాప్లు, ఫ్రిజ్లు, వాషింగ్ మెషీన్లు, రైస్ కుక్కర్లు, ఎయిర్ కూలర్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వ్యర్థాలు.గ్రామ స్థాయిలో సర్పంచ్లు మరియు వార్డు సభ్యులు లీడ్ ఫెసిలిటేటర్లుగా వ్యవహరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు విధిగా దీనిని పాటించాలి. గ్రామ స్థాయి అధికారులు దీని గురించి తమ స్టేక్ హోల్డర్స్ కు వివరించాలి. గ్రామ పంచాయతీలు చెత్త సేకరణ కోసం ఉపయోగించే ట్రాక్టర్లలో నాలుగు రకాల చెత్తను విడివిడిగా సేకరించేందుకు ప్రత్యేక క్యాబిన్లు ఏర్పాటు చేయాలి. సేకరించిన చెత్తను గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్ కు తరలించి శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలన్నారు.తడి చెత్తతో కంపోస్ట్ ఎరువు తయారు చేయాలి. పొడి చెత్తను పేపర్, ప్లాస్టిక్, రబ్బరు, మెటల్, గాజు, చెక్క మరియు వస్త్రాలుగా వేరు చేసి గుర్తింపు పొందిన రీసైక్లింగ్ ఏజెన్సీలకు పంపించాలి. ఇందుకోసం గ్రామ పంచాయతీలు సమీపంలోని ప్లాస్టిక్ మరియు ఇతర స్క్రాప్ డీలర్లు లేదా రీసైక్లింగ్ సంస్థలను గుర్తించి వాటితో ఒప్పందాలు చేసుకోవాలి.శానిటరీ చెత్తను నిబంధనల ప్రకారం ఇన్సినరేటర్లలో నిర్వీర్యం చేయాలి. ప్రత్యేక జాగ్రత్త చెత్తను కూడా వేరు చేసి అధీకృత రీసైక్లింగ్ యూనిట్లకు పంపించాలి. డంపింగ్ యార్డులలో వ్యర్థాలను భూమిలో పూడ్చివేసే (ఝుఅంటఅశ్రీశ్రీ) విధానాన్ని గణనీయంగా తగ్గించడం ఈ నూతన నియమాల ప్రధాన లక్ష్యం. అదేవిధంగా బల్క్ వేస్ట్ జనరేటర్లు (దీబశ్రీని ఝిర్వ +వఅవతీఫ్శీతీం) అనగా 20,000 చదరపు మీటర్లకు పైగా నిర్మాణ విస్తీర్ణం కలిగిన సంస్థలు, రోజుకు 40,000 లీటర్లకు పైగా నీటి వినియోగం చేసే సంస్థలు లేదా రోజుకు 100 కిలోగ్రాములకు పైగా వ్యర్థాలు ఉత్పత్తి చేసే సంస్థలు తమ వ్యర్థాలను స్వయంగా శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాల్సి ఉంటుంది. మన జిల్లాలో నేటి వరకు (11) బల్క్ వేస్ట్ జనరేటర్ సంస్థలు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (జూజదీ) ఆన్లైన్ సైట్ పోర్టల్ లో రిజిస్టర్ కాబడినాయి. మెదక్ జిల్లా లోని గౌరవ సర్పంచ్ లు, వార్డ్ మెంబర్స్, అధికారులు, మహిళా సంఘాలు, ప్రజలు ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 అమలులో భాగస్వాములు కావాలని, గ్రామాలను పరిశుభ్రంగా మరియు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని కోరారు.

# కొత్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం





- హుండీ ఆదాయం లెక్కింపు

**నగరనిజం తాండూర్ ప్రతినిధి జూన్ 17:::** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలంలోని కొత్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం హుండీ ఆదాయం రూ.6,92,047లు వచ్చినట్లు ఈవో శేఖర్ గౌడ్, దేవాలయ చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేవాలయంలో హుండీ ఆదాయం ఆలయ అధికారులు, చైర్మన్ సమక్షంలో నెలరోజుల పాటు జరిగిన జాతర ఉత్సవాలలో హుండీలో వేయబడిన నగదునుబుధవారం రోజు లెక్కించడం జరిగింది.హుండీ ఆదాయం రూ.6,92,047లు వచ్చినట్లు ఈవో శేఖర్ గౌడ్, దేవాలయ చైర్మన్ పట్లోళ్ల ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పొంబండ దేవాలయం ఈవో బాల నర్సయ్య, మాజీ చైర్మన్లు బసి రెడ్డి, నవీన్ చంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు, ఉప సర్పంచ్ రాజు, సంగం కలాన్ సీనియర్ నాయకులు నారాయణ గౌడ్, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు శంషో ద్దీన్, నాయకులు శాంతప్ప, వెంకటరెడ్డి, మహిళా నాయకురాలు రేణుక, డైరెక్టర్లు కాపు సుజాత, చెవిటి నర్సిములు, పుట్టే నాయక్, జిన్గుర్తి రాజు గౌడ్, చాకలి రాజు, రాయి పల్లి లక్ష్మి తదితరులు ఉన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్యానికి బలమైన పునాది..






- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 17:::**వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ఎస్ఐఆర్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా తాండూర్ ఆర్డీఓ అనిత ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ నుండి సెయింట్ మార్క్స్ స్కూల్ వరకు నిర్వహించిన 2కే రన్లో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎస్ఐఆర్ అవగాహన కోసం వేస్తున్న ప్రతి అడుగు ప్రజా చైతన్యానికి నాంది.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైన, రాజ్యాంగ బద్ధమైన హక్కు. ఈ హక్కును పరిరక్షించడం, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ 2కే రన్ కేవలం ఒక పరుగు కార్యక్రమం కాదు; ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే ప్రజా చైతన్య యాత్ర అని, నకిలీ ఓట్లకు తావులేకుండా, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా ప్రతిబి ఎల్ ఓ , ప్రతిబి ఎల్ ఏ అత్యంత బాధ్యతాయుతంగా పనిచేయాలి. ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత కలిసి ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రతి ఇంటికి చేర్చాలి. 'మన ఓటు -- మన భవిష్యత్తు', 'ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండాలి' అనే సంకల్పంతో ముందుకు సాగుదాం. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నేను కోరుతున్నాను అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, తాండూర్ ఆర్డీఓ అనిత, మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి, ఎమ్మార్వోలు, అధికారులు, వార్డు కౌన్సిలర్లు, మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



## మహిళా కమిషన్ చైర్పర్సన్ గద్వాల్ విజయలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపిన మొద్దు లచ్చి రెడ్డి



**ఎల్బీనగర్, జూన్ 17(నగర నిజం):** జీహెచ్ఎంసీ మేయర్గా ఉన్న సమయంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధి పనులకు విశేష సహకారం అందించిన గద్వాల్ విజయలక్ష్మి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్గా నియమితులైన సందర్భంగా, బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆమెను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గద్వాల్ విజయలక్ష్మికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మహిళల హక్కుల పరిరక్షణ, సాధికారత కోసం ఆమె సమర్థవంతంగా పనిచేసి రాష్ట్ర మహిళా కమిషన్కు మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. గద్వాల్ విజయలక్ష్మి గతంలో మేయర్గా ఉన్న సమయంలో డివిజన్ అభివృద్ధికి అందించిన సహకారాన్ని మొద్దు లచ్చి రెడ్డి గుర్తు చేసుకుంటూ, ఆమెకు నూతన బాధ్యతల్లో విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు.

## 16వ వార్డులో స్ట్రీట్ లైట్లు వెలగక ప్రజలకు ఇబ్బందులు

- సూర్య మెడికల్ నుంచి సినిమా టాకీస్ రోడ్డు వరకు అంధకారం
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై కాలనీవాసుల ఆగ్రహం



**మెదక్ బ్యూరో : నగర నిజం : తూప్రాన్, జూన్ 17:** తూప్రాన్ మున్సిపాలిటీలోని 16వ వార్డులో సూర్య మెడికల్ నుంచి సినిమా టాకీస్ రోడ్డు వరకు స్ట్రీట్ లైట్లు పనిచేయకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు మీడియాకు తెలిపారు. రాత్రి వేళల్లో రహదారి మొత్తం అంధకారంగా మారడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఈ సమస్యపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపించారు. స్ట్రీట్ లైట్ల మరమ్మతుల్లో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే స్పందించి స్ట్రీట్ లైట్లను పునరుద్ధరించాలని కాలనీవాసులు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.

## ఎమ్మెల్యే నవీన్ కుమార్ యాదవ్తో కలిసి బస్తీ లీడర్ సాబీర్ సుడిగాలి పర్యటన

- ముస్లిం సోదరులతో క్షేమం విచారించి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, 17 జూన్ (నగర నిజం ప్రతినిధి):**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని రైమాత్ నగర్ డివిజన్లో ఎమ్మెల్యే వి. నవీన్ కుమార్ యాదవ్ బస్తీ లీడర్ సాబీర్తో కలిసి సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు.పర్యటనలో భాగంగా ప్రాంతంలోని ముస్లిం సోదరులతో ఎమ్మెల్యే నవీన్ కుమార్ యాదవ్ ఆత్మీయంగా క్షేమం విచారించారు. వారితో కొద్దిసేపు ముచ్చటిస్తూ స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలు వివరించిన సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేతరి రాములు, ఆయుబ్ బాయ్, నయీం, అల్ మహమ్మద్ హరి, మహమ్మద్ ఇసాక్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పర్యటన పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఎస్ఎల్ఎన్ గ్రూప్ తిరుమలగిరిలో నూతన బ్రాంచ్ ప్రారంభానికి సన్నాహాలు



**హైదరాబాద్, 17 జూన్ (నగర నిజం ప్రతినిధి):** ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఎస్ఎల్ఎన్ గ్రూప్ తన వ్యాపార విస్తరణలో భాగంగా తిరుమలగిరిలో నూతన బ్రాంచ్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు సంస్థ విడుదల చేసిన పోస్టర్‌లో కొత్త బ్రాంచ్ ప్రారంభానికి సంబంధించిన వివరాలను వెల్లడించింది.గృహ స్వప్నాలను సాకారం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ఎస్ఎల్ఎన్ గ్రూప్, వినియోగదారులకు నమ్మకమైన రియల్ ఎస్టేట్ సేవలను అందించడంలో ప్రత్యేక గుర్తింపు పొందింది. “ప్రతి ఇంటి గడపకు విశ్వసనీయ సేవలను అందించడం” తమ సంస్థ ప్రధాన దృష్టికోణమని నిర్వాహకులు తెలిపారు.తిరుమలగిరి ప్రాంతంలో ప్రారంభం కానున్న ఈ కొత్త బ్రాంచ్ ద్వారా స్థానిక ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇంటింటికీ సేవలు, విశ్వసనీయ రియల్ ఎస్టేట్ పరిష్కారాలు, వినియోగదారుల అవసరాలకు అనుగుణమైన సేవలు, నిపుణుల మార్గదర్శకత్వం, పారదర్శక లావాదేవీలు వంటి సేవలను అందించనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎస్ఎల్ఎన్ గ్రూప్ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, కొత్త బ్రాంచ్ ప్రారంభం సంస్థ ప్రగతిలో మరో మైలురాయిగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.నూతన బ్రాంచ్ ప్రారంభంతో తిరుమలగిరి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు గృహ కొనుగోలు, స్థలాల విక్రయాలు, పెట్టుబడుల విషయంలో నమ్మకమైన సేవలు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయని నిర్వాహకులు తెలిపారు.

## తూప్రాన్‌లో బాల కార్మికుల నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు

- **ధాబాలు, హోటళ్లు, చికెన్ సెంటర్లు, కిరాణా దుకాణాల్లో ఎస్ఐ గంగరాజు తనిఖీలు**
- **బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక**




**మెదక్ బ్యూరో: నగర నిజం : తూప్రాన్, జూన్ 17:**ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాల కార్మికుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తూప్రాన్ ఎస్ఐ గంగరాజు ఆధ్వర్యంలో ధాబాలు, హోటళ్లు, చికెన్ సెంటర్లు, కిరాణా దుకాణాలు మరియు ఇతర వ్యాపార సంస్థలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వ్యాపార సంస్థల యజమానులకు బాల కార్మికులను పనిలో నియమించరాదని అవగాహన కల్పించారు. బాల కార్మికుల (నిషేధం మరియు నియంత్రణ) చట్టం ప్రకారం చిన్నారులను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే బాలల హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ వాణి , కానిస్టేబుళ్లు, సిబ్బంది మరియు సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





- **ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 17:::**వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉచిత రెడ్‌గ్రామ్ కంది, మినుములు, పెసర్లు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడం ద్వారా పప్పుధాన్యాల ఉత్పత్తి పెరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, నాణ్యమైన విత్తనాల వినియోగం వల్ల దిగుబడులు పెరిగి రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని తెలిపారు. ప్రభుత్వం రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలను అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. తాండూరు నియోజకవర్గంలోని రైతుల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని, రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుందని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. అన్నదాత సంతోషమే ప్రభుత్వ లక్ష్యం.. రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గారు అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు , ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, ఏడీఏ అరుణ ,మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శంషాబాద్ లో నేడు కరెంటు కోతలు- ఏఈ షేక్ బాషా






- **సాధారణ మరమ్మత్తుల కోసం పవర్ కట్ విధిస్తున్నట్లు ప్రకటించిన అధికారులు**
- **కరెంటు కోతలకు ప్రజలు సహకరించాలని ఏఈ షేక్ బాషా విజ్ఞప్తి**

**రాజేంద్రనగర్, జూన్ 17 (నగరనిజం ప్రతినిధి)** వర్షాకాలం నేపథ్యంలో సాధారణ మరమ్మత్తుల కోసం గురువారం నాడు (నేడు) శంషాబాద్ పరిధిలో కరెంటు కోతలు విధిస్తున్నట్లు ట్రాన్స్ కో ఏఈ షేక్ బాషా ప్రకటించారు. గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్న 2 గంటల వరకు ఈ కరెంటు కోతలు అమలులో ఉంటాయని ప్రకటించిన ఏఈ.... ఇందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వేసవి కాలం ముగిసి వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించాయి. ఈ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ సహా అనేక చోట్ల వర్షాలు మొదలయ్యాయి. వర్షాకాలం నేపథ్యంలో సాధారణ మరమ్మత్తుల కోసం గురువారం నాడు శంషాబాద్ ఫీడర్ మరియు ఎంఆర్ఓ ఫీడర్ పరిధిలో కరెంటు కోతలు విధిస్తున్నట్లు శంషాబాద్ ట్రాన్స్ కో ఏఈ షేక్ బాషా ప్రకటించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ కరెంటు కోతలు అమలులో ఉంటాయని తెలిపారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్, ఆర్.జి.ఐ.ఏ పోలీస్ స్టేషన్, సిద్ధాంతి సమీపంలోని నక్షత్ర విల్లాస్ కాలనీ, సిద్ధాంతి, హుడా కాలనీ, ఆర్ బి నగర్, కరుణామయ కాలనీ, సాతంరాయి, సంపత్ నగర్, మిషన్ కాంపౌండ్ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కరెంటు కోతలు విధిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆ తర్వాత మధ్యాహ్నం రెండు గంటల నుండి శంషాబాద్ ఎమ్మార్వో కార్యాలయం రూటు, మహావీర్ కాంప్లెక్స్, శంషాబాద్ కూరగాయల మార్కెట్, ఇంచ్ బై ఇంచ్, కశిష్ ఫంక్షన్ హాల్ ప్రాంతాల్లో సాయంత్రం వరకు కరెంటు కోతలు అమలులో ఉంటాయని ఏఈ షేక్ బాషా ప్రకటించారు. సాధారణ మరమ్మత్తుల కోసం కరెంట్ కోతలు విధిస్తున్న నేపథ్యంలో శంషాబాద్ ప్రజానీకం సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జిల్లా డీఈఓను కలిసిన తెలంగాణ పీడీ, పీఈటీ సంఘం నాయకులు



**ఇబ్రహీంపట్నం, జూన్ 17 ( నగరనిజం ) :** రంగారెడ్డి జిల్లా నూతన విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన డీఈవో వెంకటేశ్వర్లుని వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబేర్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లుని కలిసి పాఠశాలల్లో క్రీడల అభివృద్ధికి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు అందించాలని, ఈ విద్య సంవత్సరం జరిగే పాఠశాల క్రీడలకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని కోరారు. వ్యాయామ విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అలాగే డీఈవో వెంకటేశ్వర్లుకి సంఘం డైరీ అందించి, శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ... తప్పకుండా క్రీడల అభివృద్ధికి, తమ వంతుగా తోడ్పాటు అందిస్తానని తెలిపారు. క్రీడలకు పూర్తిస్థాయిలో అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. అన్ని సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబేర్, జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ రామచంద్రుడు, నాయకులు అబ్దుల్లా, భాస్కర్, యాదమ్మ, ఆనంద్ బాబు, మహిపాల్, జావిద్, రాథోడ్, దశరథ్, కృష్ణ, అమృత, తిరుపతి, రమేష్, కృష్ణ రెడ్డి,శేఖర్, శ్రీనివాస్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహపురి కాలనీలో నూతనంగా ప్రారంభమైన లావిస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్

**ఎల్బీనగర్; జూన్, 17 (నగర నిజం):** ఎల్బీనగర్ నియోజకవర్గం లోని స్నేహపురి కాలనీలో, నూతనంగా ప్రారంభమైన లావిష్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ నాయకోటి పవన్ కుమార్ పాల్గొని రెస్టారెంట్ ను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ నాయకోటి పవన్ కుమార్ మాట్లాడుతూ..ఈ రెస్టారెంట్ ద్వారా నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం మరియు ఉత్తమ సేవలతో



ప్రజలకు సేవలందించాలని, స్థానిక ప్రాంతాల్లో ఇటువంటి వ్యాపార సంస్థలు ఏర్పడటం ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అలాగే లావిష్ రెస్టారెంట్ యాజమాన్యం విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, ప్రజల ఆదరణతో ఈ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు.అనంతరం నిర్వాహకులు ఆదినారాయణ, సురేంద్ర, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, ఖాదిర్ గార్లకు పవన్ కుమార్ గారు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్ , బిజెపి సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలి.

- **లేబర్ కోడులను రద్దు చేయాలి**
- **21న నాన్ పర్మినెంట్ కార్మికుల రాష్ట్ర మహాసభ.**
- **సిఐటియూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి**




**మెదక్ బ్యూరో :నగర నిజం : మనోరబాద్ :** కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలని, లేబర్ కోడులు రద్దు చేయాలని సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 21న సంగారెడ్డి పట్టణంలో జరుగు నాన్ పర్మనెంట్ కార్మికుల రాష్ట్ర మొదటి మహాసభ మెదక్ జిల్లాలోని కార్మిక వర్గం పాల్గొనాలని మనోహరాబాద్ మండలం లోని రామయ్య పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఇండస్ మెడికేర్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు) ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో నెంబర్ 6ను కార్మికుల వేతనాలను పెంచుతూ విడుదల చేయడం జరిగిందని కానీ వేతనాల పెంపుదల అశాస్త్రీయ పద్ధతిలో ఉందని డాక్టర్ ఆక్రాయిడ్ ఫార్ములా, 1951 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ పద్ధతులను అవలంబించలేదని అన్నారు. కనీస పరమైన జీవన ప్రమాణాలను పరిగణలోకి తీసుకోలేదని విమర్శించారు. పెంచిన వేతనాలను సవరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో నూతన లేబర్ కోడ్ లను అమలు చేయవద్దని కార్మికుల వ్యతిరేకంగా ఉన్న కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన కార్మిక కోడ్ లను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం కార్మికులకు ద్రోహం చేయడమేనని అన్నారు. పరిశ్రమల్లో ఇప్పటికే కనీస వేతనాలు, చటపరమైన సౌకర్యాలు అమలుకు నోచుకోవడం లేదని, కాంట్రాక్టు, నిమ్స్, న్యాప్స్, స్టాపు, ఫిక్స్ టైం, తదితర రూపాల్లో పరిశ్రమలలో కార్మికులను నియమించుకొని చట్టాలను ఉల్లంఘించి పని చేయించడం జరుగుతుందని కార్మికుల భద్రతను వదిలేశారని అన్నారు. పర్మినెంట్, కార్మికుల సౌకర్యాలు అమలు కోసం తెలంగాణ రాష్ట్ర నాన్ పర్మినెంట్ వర్కర్స్ యూనియన్ పోరాటం నిర్వహిస్తుందని తెలిపారు. 21న సంగారెడ్డి పట్టణంలో జరుగు రాష్ట్ర ప్రథమ మహాసభలో సిఐటియు కేంద్ర, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని మెదక్ జిల్లాలోని కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బాలేష్, ఇండస్ మెడికేర్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు గురుమూర్తి, గిరి తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం



# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి థ్యాంక్స్ చెప్పిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- అరుదైన వ్యాధితో బాధపడుతున్న అభిమాని నిరంజన్‌ను పరామర్శించిన పవన్
- హనుమకొండ పర్యటనకు సహకరించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు
- తెలంగాణ పోలీసు శాఖకు, అధికారులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన పవన్
- తెలంగాణ ప్రజలు చూపిస్తున్న ప్రేమను జీవితాంతం గుర్తుంచుకుంటానని ట్వీట్
- నిరంజన్ ధైర్యం, ఆత్మవిశ్వాసం స్ఫూర్తిదాయకమని ప్రశంసలు

**అమరావతి, నగర నిజం** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న అభిమానిని పరామర్శించేందుకు ఆయన ఈరోజు వరంగల్ జిల్లా హనుమకొండకు వెళ్లారు. పర్యటన ముగిసిన అనంతరం, తనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ చేశారు.



### నిరంజన్ ఆకాంక్షను నెరవేర్చిన పవన్

కొన్ని రోజుల క్రితం హనుమకొండకు చెందిన నిరంజన్ అనే యువకుడు, తాను ఓ అరుదైన వ్యాధితో పోరాడుతున్నానని, తన అభిమాన నటుడు పవన్ కల్యాణ్‌ను కలవడమే తన కోరిక అని పేర్కొంటూ ఓ వీడియో విడుదల చేశాడు. ఆ వీడియో పవన్ దృష్టికి చేరింది. దీంతో వెంటనే స్పందించిన ఆయన, అభిమాని ఆకాంక్షను నెరవేర్చాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే ఈరోజు నేరుగా హనుమకొండలోని నిరంజన్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ నిరంజన్ ప్రదర్శిస్తున్న ధైర్యం, ఆత్మవిశ్వాసం తనను ఎంతగానో కదిలించిందని పవన్ పేర్కొన్నారు. "అరుదైన వ్యాధితో చేస్తున్న పోరాటంలో నిరంజన్ అసాధారణ ధైర్యం, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న తీరు ఎంతో స్ఫూర్తిదాయకం. అతని మనోధైర్యం ప్రశంసనీయం. నిరంజన్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని ప్రార్థించాను. భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు అతనికి ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను" అని పవన్ తన పోస్టులో వివరించారు.

### తెలంగాణ ప్రభుత్వానికి, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు

ఈ పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి, తనకు పూర్తి సహకారం అందించిన తెలంగాణ ప్రభుత్వానికి పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "నా వరంగల్, హనుమకొండ పర్యటనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసు శాఖలోని ఉన్నతాధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.అదే సమయంలో తెలంగాణ ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయతలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వారి అభిమానం తనకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తుందని, వారి మమకారాన్ని జీవితాంతం తన హృదయంలో నిలుపుకొంటానని పవన్ భావోద్వేగంగా రాశారు. చివరగా "ప్రియమైన నిరంజన్.. నీ ధైర్యం నీ కష్టాలకంటే గొప్పది. త్వరలో నిన్ను సంపూర్ణ ఆరోగ్యంతో, చిరునవ్వుతో చూడాలని కోరుకుంటున్నాను" అంటూ అభిమానికి భరోసా ఇచ్చారు.

## సోమవారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి మర్కుక్ మండల కేంద్రంలో నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రారంభించారు






**మెదక్ బ్యూరో : నగర నిజం :సిద్దిపేట 15 జూన్ 2026.**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి వరగంటి శాస్త్రి తో కలిసి అన్ని క్లాస్ రూమ్ లను, మౌలిక వసతులను పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా విద్యార్థులను పాఠశాలకు తీసుకురావడం అది ఇండ్లలోకి సురక్షితంగా చేరవేయడానికి 4 బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు సెక్షన్లలో 100 ప్రీప్రైమరీ స్కూల్ విద్యార్థులు, 1 వ తరగతి నుండి 8 వ తరగతి వరకు ప్రతి క్లాస్కు 40 మంది చొప్పున 320 మంది విద్యార్థులు మొత్తం 420 మంది విద్యార్థులతో ఈరోజు పాఠశాలను ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. వచ్చే సంవత్సరం నుండి రెండవ సెక్షన్లలో కూడా విద్యార్థులు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించినప్పుడే అక్కడి నుండే మర్కుక్ తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను ప్రారంభించారనీ ఈరోజు నుంచి తరగతులు ప్రారంభమయ్యాయనీ గతంలో పోలీస్ వారి క్వాటర్స్ కోసం ఉపయోగించిన ఈ భవనాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్ కోసం ఉపయోగిస్తున్నామనీ శాశ్వత భవనాల నిర్మాణానికి 16 కోట్ల 62 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయనీ వాటితో పాఠశాల భవనం నిర్మాణం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, స్థానిక మండల స్థాయి అధికారులు, విద్యార్థుల పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# భారత నావికుల భద్రతే ముఖ్యం

- జీ7 శిఖరాగ్ర సమావేశంలో మోదీ, ట్రంప్ కరచాలనం
- ఈ అంశాన్ని అమెరికా, ఇరాన్ శాంతి ఒప్పందంలో చేర్చాలి
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ప్రధాని మోదీ విజ్ఞప్తి
- హార్ముజ్ జలసంధిని తెరిచి ఉంచాలన్న ప్రధాని మోదీ
- పశ్చిమాసియా సంఘర్షణ ముగింపునకు ట్రంప్ కృషి చేస్తున్నారని ప్రశంసలు
- వాణిజ్య ఒప్పందంపై చాలా సమీపంలోకి వచ్చేశామని ప్రకటన
- ఒమన్ తీరంలో ముగ్గురు భారతీయుల మృతి పట్ల ట్రంప్ సంతాపం

**హార్ముజ్ ,నగర నిజం:** హార్ముజ్ జలసంధి సహా అంతర్జాతీయ సముద్ర రవాణా మార్గాల్లో భారత నావికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రధాని నరేంద్ర




మోదీ స్పష్టంచేశారు. బుధవారం ఫ్రాన్స్‌లో జీ7 శిఖరాగ్ర సమావేశం సందర్భంగా మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భ ంగా నావికుల భద్రత అంశాన్ని మోదీ ప్రస్తావిం చారు. పశ్చిమాసియా సంక్షోభం వల్ల ఆ ప్రాంతంలో భారత నావికులకు ఎదురవుతున్న ఇబ్బందులను ట్రంప్ దృష్టికి తీసుకెళ్లారు.వారికి భద్రత కల్పించే అంశాన్ని ఇరాన్‌తో ప్రతిపాదించిన శాంతి ఒప్పందంలో చేర్చాలని కోరారు. ఇటీవల ఒమన్ తీరంలో వాణిజ్య నౌకలపై అమెరికా సైన్యం వైమానిక దాడులకు పాల్పడడంతో ముగ్గురు భారతీయులు మరణించిన సంగతి తెలిసిందే. దీనిపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. అమెరికా దుశ్చర్యను ప్రజలు ముక్తకంఠంతో ఖండిం చారు.అమెరికా దాడుల్లో ముగ్గురు భారతీయులు మృతి చెందితే మోదీ ప్రభుత్వం సరిగ్గా స్పందించ లేదన్న ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే భారత నావికుల భద్రత గురించి ట్రంప్‌తో భేటీలో మోదీ ప్రధానంగా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. వారి ద్దరూ భారత్, అమెరికా సంబంధాలు, ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

### హార్ముజ్ జలసంధిని తెరవాల్సిందే

పశ్చిమాసియా సంఘర్షణను ముగించడానికి డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న కృషిని ప్రధాని మోదీ అభినందించారు. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరే శాంతి ఒప్పందంలో భారత నావికుల భద్రతకు సంబంధించిన నిబంధనలు ఉంటాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. హార్ముజ్ జలసంధిని తెరిచి ఉంచడం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమని స్పష్టంచేశారు. అక్కడ ఎల్లప్పుడూ స్వేచ్ఛాయుత నౌకాయానికి అనుకూల పరిస్థితులు ఉండాలని చెప్పారు.ప్రపంచవ్యాప్తంగా సముద్ర వాణిజ్య మార్గాల్లో లక్షలాది మంది భారతీయ నావికులు పనిచేస్తున్నారని, వారి భద్రత తమ అత్యంత కీలకమని వివరించారు. అమెరికా, ఇరాన్ ఒప్పందంతో వారి భద్రతకు కచ్చితమైన హామీ లభిస్తుందని ఆశిస్తున్నట్లు మోదీ తెలిపారు. వాణిజ్యం, ఇంధనం, రక్షణ, సాంకేతికత, ప్రజల మధ్య సంబంధాల వంటి అంశాల్లో ద్వైపాక్షిక సహకారం విషయంలో సాధించిన పురోగతిని తాము సమీక్షించామని వెల్లడించారు.

### మోదీ చాలా కఠినమైన వ్యక్తి, కిల్లర్

భారత ప్రధాని మోదీతో అద్భుతమైన సమావేశం జరిగిందని డొనాల్డ్ ట్రంప్ ఉద్ఘాటించారు. మోదీపై ప్రశంసల జల్లు కురిపించారు.

## మావోయిస్టులకు మరో గట్టి ఎదురుదెబ్బ

- 'మోస్ట్ వాంటెడ్' మహిళా నేత శకుంతల సరెండర్
- రెండు దశాబ్దాలుగా కీలకంగా వ్యవహరించిన శకుంతల అలియాస్ పుష్ప

**అమరావతి, ,నగర నిజం:**ఆపరేషన్ కగార్ ప్రభావంతో మావోయిస్టు పార్టీలో సరెండర్ల పర్వం కొనసాగుతోంది. తాజాగా, రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ బలగాలకు తలనొప్పిగా మారిన మహిళా మావోయిస్టు నేత శకుంతల అలియాస్ పుష్ప లొంగిపోయారు. ఒక తుపాకీ, 40 రౌండ్ల తూటాలతో కోల్‌కతా పోలీసుల ముందు ఆమె సరెండర్ అయ్యారు. ఆమెపై ప్రభుత్వం రూ.10 లక్షల రివార్డు ప్రకటించిన సంగతి గమనార్హం. ఈ సందర్భంగా కోల్‌కతా పోలీస్ కమిషనర్ అజయ్ నంద్ మాట్లాడుతూ, శకుంతల 2001లో చిన్న వయసులోనే మావోయిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితురాలై సంస్థలో చేరినట్లు తెలిపారు. తొలుత సాంస్కృతిక విభాగంలో విప్లవ గీతాలు, ప్రచార కార్యక్రమాలు, కరపత్రాల పంపిణీలతో చురుగ్గా పని చేశారు. తర్వాత పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ లో కీలక నేతగా ఎదిగారు. దల్మా జోన్ జోనల్ కమిటీ సభ్యురాలిగా బీహార్-జార్ఖండ్-ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో అనేక హింసాత్మక ఘటనల్లో ఆమె పాత్ర ఉన్నట్లు వెల్లడించారు.సరెండర్ అనంతరం మీడియాతో మాట్లాడిన శకుంతల, "హింస వల్ల భవిష్యత్ లేదు" అంటూ అడవుల్లో ఇప్పటికీ సాయుధ పోరాటాన్ని కొనసాగిస్తున్న మావోయిస్టులకు సందేశం ఇచ్చారు. "తుపాకీ పట్టుకోవడం కంటే ప్రశాంతంగా జీవించడం మంచిది. హింసతో ఎలాంటి భవిష్యత్తు లేదు. అందరూ త్వరగా ఆయుధాలు వదిలి సమాజంలోకి వచ్చి కొత్త జీవితం ప్రారంభించాలి" అని పిలుపునిచ్చారు. శకుంతల సరెండర్‌తో జంగల్‌మహల్ సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టు నెట్‌వర్క్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు పోలీసు ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఆమెను చూసి మిగిలిన క్యాడర్లు కూడా లొంగిపోయే అవకాశం ఉందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సైబర్ నేరగాళ్లు సమాజానికి పరాన్నజీవులు

- సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు

**అమరావతి, ,నగర నిజం:** సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల సంపదను దోచుకునే 'పరాన్నజీవులు' అని, వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఉందని సుప్రీంకోర్టు బుధవారం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఒక సైబర్ మోసం కేసులో నిందితుడికి బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరిస్తూ న్యాయస్థానం ఈ



వ్యాఖ్యలు చేసింది.జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. తనపై వివిధ రాష్ట్రాల్లో నమోదైన ఎఫ్ఐఆర్‌లను కలిపి విచారించాలని కోరుతూ నిందితుడు దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఈ అంశంపై సంబంధిత హైకోర్టులను ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది."మీలాంటి వారు పరాన్నజీవులు. అమాయక మదుపరుల నుంచి సొమ్ము వసూలు చేసి వారిని వంచిస్తున్నారు. సైబర్ నేరగాళ్ల విషయంలో మేము అత్యంత కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుంది" అని విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఈ తరహా నేరగాళ్లు తమిళనాడు నుంచి జమ్మూకశ్మీర్ వరకు దేశవ్యాప్తంగా అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ధర్మాసనం ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేసింది.ఇలాంటి నేరస్థులను జైల్లోనే ఉంచడం సామాజిక ప్రయోజనాలకు శ్రేయస్కరమని ధర్మాసనం పేర్కొంది. దేశంలో "డిజిటల్ అరెస్ట్" వంటి స్కామ్‌లతో సహా ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోతున్న నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ మోసాల ధాటికి వృద్ధులు, సామాన్యులు కోట్ల రూపాయలు మేర నష్టపోతున్నారని, అటువంటి వారిని కట్టడి చేసేందుకు కఠినమైన న్యాయపరమైన వైఖరి అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

## ఓ మహిళ పేరు మీదున్న ప్రపంచంలోని ఏకైక దేశం ఇదే!

- సెయింట్ లూసియా ఓ మహిళ పేరు మీదున్న ఏకైక దేశం
- ఈ దేశానికి సెయింట్ లూసీ ఆఫ్ సిరాక్యూస్ పేరు
- లూసీ మూడో శతాబ్దంలో జీవించిన క్రైస్తవ మహిళ
- ద్వీపానికి ఆ పేరు ఎలా వచ్చిందనే విషయంలో భిన్న కథనాలు

**అమరావతి,,నగర నిజం:** ప్రపంచంలో దాదాపు 200 దేశాలు ఉన్నాయి. వాటి పేర్ల వెనక రాజులు, రాజవంశాలు, తెగలు, నదులు, పర్వతాల కథలు దాగి ఉంటాయి. కానీ ఓ దేశం మాత్రం వీటన్నింటికీ భిన్నం. ఎందుకంటే ఆ దేశానికి ఓ మహిళ పేరు పెట్టారు. అది కూడా చరిత్రలో నిజంగా జీవించిన మహిళ పేరు. కరేబియన్ సముద్రంలో ఉన్న చిన్న ద్వీప దేశం సెయింట్ లూసియా ఈ అరుదైన గుర్తింపుతో ప్రపంచవ్యాప్తంగా



ప్రత్యేక స్థానం సంపాదించింది.సెయింట్ లూసియా అనే పేరు వెనకున్న మహిళ సెయింట్ లూసీ ఆఫ్ సిరాక్యూస్. మూడో శతాబ్దంలో ఇటలీలోని సిసిలీ ప్రాంతంలో జీవించిన ఆమె క్రైస్తవ విశ్వాసాల కోసం ప్రాణత్యాగం చేసిన మహిళగా చరిత్రలో నిలిచిపోయారు. పేదలకు సహాయం చేయడం, తన విశ్వాసాన్ని వదులుకోకుండా నిలబడటం వల్ల క్రైస్తవ ప్రపంచంలో ఆమెకు ప్రత్యేక గౌరవం లభించింది.ఈ ద్వీపానికి సెయింట్ లూసియా అనే పేరు ఎలా వచ్చిందన్న విషయంపై స్పష్టమైన ఆధారాలు లేవు. అయితే ఫ్రెంచ్ నావికులు సెయింట్ లూసీ జయంతి రోజున ఈ ద్వీపాన్ని చేరుకున్న తర్వాత ఆమె పేరును పెట్టారని ఒక కథనం చెబుతోంది. మరో కథనం ప్రకారం డిసెంబరు 13న ద్వీపాన్ని గుర్తించిన ఫ్రెంచ్ అన్వేషకులు ఆ పేరు పెట్టారు. ఏ కథనం నిజమైనదో తేలకపోయినా 16వ శతాబ్దం నుంచే మ్యాప్‌లలో సెయింట్ లూసియా పేరు కనిపించడం ప్రారంభమైంది.యూరోపియన్లు రాకముందు ఈ ద్వీపానికి వేరే పేర్లు ఉండేవి. దక్షిణ అమెరికా నుంచి వచ్చిన అరావాక్ ప్రజలు దీనిని 'ఇయోవనలావో' అని పిలిచేవారు. తర్వాత అక్కడ స్థిరపడిన కలినాగో ప్రజలు హెవనోరా అనే పేరుతో వ్యవహరించారు. ఆసక్తికర విషయం ఏమిటంటే నేటికీ దేశంలోని ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయం హెవనోరా పేరుతోనే కొనసాగుతోంది.ఈ ద్వీపం కోసం ఒకప్పుడు ఫ్రాన్స్, బ్రిటన్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఎన్నోసార్లు పాలకులు మారినా సెయింట్ లూసియా అనే పేరు మాత్రం అలాగే కొనసాగింది. చివరకు బ్రిటన్ అధీనంలోకి వెళ్లిన ఈ దేశం 1979లో స్వాతంత్ర్యం పొందింది. ప్రస్తుతం సుమారు 1.8 లక్షల జనాభా ఉన్న సెయింట్ లూసియా ప్రకృతి అందాలకు కూడా ప్రసిద్ధి చెందింది. సముద్ర తీరాలు, అగ్నిపర్వత శిఖరాలు, దట్టమైన అడవులు ఈ దేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. చిన్న దేశమే అయినా ఓ చారిత్రక మహిళ పేరు మీద ప్రపంచంలోనే ఏకైక స్వతంత్ర దేశంగా సెయింట్ లూసియా చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుంది.